# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>12.12.2025.</u>**

## <u>సాంకేతికతనే ఆయుధంగా చేసుకుని పర్యవేక్షిస్తున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.</u>

- **ఏ.ఐ.డ్రోన్ మరియు సి.సి.కెమెరాల ద్వారా భవానిల రద్దీ పరిశీలన**
- **ఫేసియల్ రికగ్నైజెషన్ కెమెరాల ద్వారా పాత నేరస్థుల కదలికలపై నిఘా**

భవాని దీక్షల విరమణ కార్యక్రమ నేపథ్యంలో పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను ఆయుధంగా చేసుకుని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈ రోజు  నగర పోలీస్ కమీషనర్ గారు ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవానీ దీక్షా విరమణ బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుండి సి.సి.కెమెరాల ద్వారా స్నాన ఘాట్ లను, క్యూలైన్స్, పార్కింగ్ ప్రదేశాలను, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి బందోబస్తు సిబ్బందికి తగు సూచనలు చేశారు.

ట్రాఫిక్ పరంగా ఎక్కడా అవంతరాలు ఏర్పడకుండా అస్త్రం యాప్ ద్వారా పర్యవేక్షిస్తూ భవానీలు వారి వాహనాలను నిర్ణీత ప్రదేశాలాలో పార్కింగ్ చేసుకునే విధంగా ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పర్యవెక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ డి.సి.పి.గారికి పలు సూచనలు చేశారు.

అదేవిధంగా ఏ.ఐ. డ్రో న్ కెమెరాల ద్వారా  గిరిప్రదక్షణ ఏరియాలలోని రద్దీని పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఫేసియల్ రికగ్నైజెషన్ కెమెరాల ద్వారా టెంపుల్ పరిసర ప్రాంతాలలో  పాత నేరస్థుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసి పాత నేరస్థులను గుర్తించిన వెంటనే కంట్రోల్ రూం నుండి ఆ ఏరియాలోని క్రైమ్ సిబ్బందికి ఫోటోలను పంపి సదరు వ్యక్తులను  అదుపులోనికి విచారించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

భవానీ భక్తుల దర్శనము ఎంత సమయం పడుతుంది అనే విషయం ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సచివాలయ మహిళా పోలీస్ వారికి పలు సూచనలు చేశారు.

అనంతరం హోమగుండాలను, విరుముడి స్టాల్స్ మరియు ప్రసాదం కౌంటర్లను పరిశీలిస్తూ అధికారులను మరియు సిబ్బందిని తగు సూచనలిస్తూ అప్రమత్తం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్.,గారు, డి.సి.పి.లు శ్రీ లక్ష్మి నారాయణ ఐ. పి. ఎస్. గారు, శ్రీమతి షిరీన్ బేగం ఐ.పి.ఎస్.గారు, శ్రీమతి కృష్ణ ప్రసన్న ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఆనంద్ బాబు గారు, ఇన్ ఛార్జ్ కలెక్టర్ శ్రీ ఇలాక్కియా ఐ.ఏ.ఎస్.గారు, ఇతర అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్. ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

*  *  *